ChimataMusic.com

# మల్లెపందిరి నీడలోన జాబిల్లి..

**చిత్రం: మాయదారి మల్లిగాడు (1973)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

మల్లెపందిరి నీడలోన జాబిల్లి..

మంచమేసి వుంచినాను జాబిల్లి..

మల్లెపందిరి నీడలోన జాబిల్లి..

మంచమేసి వుంచినాను జాబిల్లి..

మా అన్నకు, మా చంద్రికి ఇది తొలిరేయి..

నాకిది వరమోయి!!

కళ్ళుకుట్టి వెళ్ళకోయి జాబిల్లి..

తెల్లవారనీయకోయి ఈ రేయి!!

**చరణం 1:**

గడుసుపిల్లకు వయసు నేడే గురుతుకొచ్చిందీ..

మొరటువాని మనసుదానికి పులకరించిందీ..

గడుసుపిల్లకు వయసు నేడే గురుతుకొచ్చిందీ..

మొరటువాని మనసుదానికి పులకరించిందీ..

ఇద్దరికి ఈనాడు నువ్వే ముద్దు నేర్పాలి..

ఆ ముద్దు చూసి చుక్కలే నిను వెక్కిరించాలి!!

కళ్ళుకుట్టి వెళ్ళకోయి జాబిల్లి..

తెల్లవారనీయకోయి ఈ రేయి!!

## చరణం 2:

పెళ్ళి సంబరమెన్నడెరుగని ఇల్లు నాదీ..

పసుపుతాడే నోచుకోని బ్రతుకు నాదీ..

పెళ్ళి సంబరమెన్నడెరుగని ఇల్లు నాదీ..

పసుపుతాడే నోచుకోని బ్రతుకు నాదీ..

ఈ పెళ్ళి చేసి నేను కూడా ముత్తైదువైనాను..

ఈ పుణ్ణెమే పై జన్మలో నను ఇల్లాలిని చేయాలి!!

కళ్ళుకుట్టి వెళ్ళకోయి జాబిల్లి..

తెల్లవారనీయకోయి ఈ రేయి!!

మల్లెపందిరి నీడలోన జాబిల్లి..

మంచమేసి వుంచినాను జాబిల్లి..

మా అన్నకు, మా చంద్రికి ఇది తొలిరేయి..

నాకిది వరమోయీ!!

కళ్ళుకుట్టి వెళ్ళకోయి జాబిల్లి..

తెల్లవారనీయకోయి ఈ రేయి!!

ఊహు ఊహు ఊహు ఊహు ఊహూహు..

ఊహు ఊహు ఊహు ఊహు ఊహూహు..